
ఉందామా? పోదామా?

ఇంతకాలం 'వై నాట్ 175' అంటూ డాంబికాలు పలికిన వైసీపీ నాయకులను తాజా ఘటనలు కలవర పెడుతున్నాయి. మళ్లీ తామే అధికారంలోకి వస్తామని నిన్నమొన్నటి వరకు ధీమాగా చెప్పుకొచ్చిన నేతలంతా ఇప్పుడు పార్టీలో ఉండాలా.. వెళ్లిపోవాలా.. అనే సందిగ్ధంలో పడ్డారు. ఎప్పుడు ఎవరు పార్టీ నుంచి వెళ్లిపోతారో తెలియని స్థితి అధినాయకుడికి ఏర్పడింది. ఇప్పటికే బీసీలలో బలమైన పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్‌కుమార్ రాజీనామా చేశారు. ఎమ్మిగనూరు టికెట్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్న రుద్రగౌడ్, బుట్టా రేణుక సైలెంట్ అయ్యారు. ఆలూరు వైసీపీలో వర్గపోరు రోడ్డున పడింది. కేవీ సుబ్బారెడ్డి విద్యా సంస్థల అధినేత కేవీ సబ్బారెడ్డి కుటుంబం వైసీపీకి టాటా చెప్పి పసుపు కండువా వేసుకుంది. వైసీపీలో ఏ ఇద్దరు కలిసినా 'నెక్స్ ఎవరు?' అనే చర్చ జరుగుతున్నది. ఎన్నికలు దగ్గరపడే కొద్ది వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు పెరిగే అవకాశం ఉండడంతో ఆ పార్టీ ముఖ్య నేతలను భయం వెంటాడుతోంది.



- వైసీపీ నాయకుల్లో సందిగ్ధం ఇప్పటికే ఎంపీ సంజీవ్‌కుమార్ గుడ్ బై
- టాటా చెప్పిన కేవీ సుబ్బారెడ్డి కుటుంబం
- తటస్థంగా రుద్రగౌడ్, బుట్టా పత్తికొండ, ఆలూరులో రోడ్డున పడిన వర్గపోరు
- పాణ్యంలో వైసీపీ నేత రాజన్న, ఐప్యాక్ సభ్యుడి ఆడియో వైరల్
- ఎన్నికల ముందు వరుస ఘటనలతో వైసీపీ పెద్దల్లో కలవరం



కర్నూలు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న కీలక సమయంలో వైసీపీ నాయకులు టీడీపీ వైపు అడుగులు వేస్తున్నారు. సీఎం జగన్ సారథ్యంలోని వైసీపీ ప్రభుత్వం పని తీరుపై ఉద్యోగులు, కార్మికులు, రైతులు, యువతరం.. ఇలా అన్ని వర్గాల్లో వ్యతిరేకత ఉందని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయి. జగన్ నమ్ముకున్న ఐప్యాక్ సర్వేలో ఆ పార్టీ నాయకుల్లోనే తీవ్రత వ్యతిరేకత ఉందని మంగళవారం వైరల్ అయిన ఆడియో స్పష్టం చేస్తోంది. ఈ పరిస్థితుల్లో అధికార నాయకులు కొందరు సేఫ్ జోన్ చూసుకుంటున్నారు. సీఎం జగన్ మూడు విడతలుగా అభ్యర్థుల జాబితా విడుదల చేస్తే.. కర్నూలు ఎంపీ, ఆలూరు, ఎమ్మిగనూరు, కోడుమూరు (ఎస్సీ) నియోజకవర్గాల అభ్యర్థులను మాత్రమే ప్రకటించారు. నంద్యాల ఎంపీ సహా 11 నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఎమ్మిగనూరు ఇన్‌చార్జిగా మాచాని వెంకటేశ్‌ను నియమించినా పార్టీలోనే వ్యతిరేకత వల్ల రీసర్వే చేయిస్తున్నట్లు తెలుస్తోంది. ఐదేళ్ల పార్టీకి సేవలు చేస్తే చివరకు టికెట్ ఇవ్వరా..? అని ముఖ్య నేతలు ప్రత్యామ్నాయం దిశగా అడుగులు వేస్తున్నారు.



పల్లెల్లో కూడా ప్రభుత్వ వ్యతిరేకత

జగన్ ప్రభుత్వంపై పట్టణాల్లో ఉద్యోగులు, వ్యాపారుల్లో ఒక్కటే వ్యతిరేకత ఉంది. గ్రామాలు, పేదలు అధికంగా ఉండే కాలనీల్లో, గ్రామాల్లో వ్యతిరేకత లేదని ఇన్నాళ్లూ ఆ పార్టీ నాయకులు చెప్పుకుంటూ వచ్చారు. జిల్లాలో వైరల్‌గా మారిన ఆడియోలో ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో బోయ సామాజికవర్గానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు రాజన్న, ఐప్యాక్ టీం సభ్యుడు మోహన్ మధ్య జరిగిన సర్వే సంభాషణ వింటే గ్రామాల్లో కూడా వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని, వైసీపీ గ్రామ స్థాయి నాయకుల్లో కూడా వ్యతిరేకత ఉందని స్పష్టం అవుతోంది. ఈ పార్టీ తిరిగి గెలుస్తుందో లేదో అర్థం కావడం లేదని అని, గ్రామంలో ఒక్క రూపాయి అభివృద్ధి పనులు కూడా జరగలేదని, అభివృద్ధి 'జగనన్న శూన్యం' అని ఆ ఆడియోలో రాజన్న పేర్కొన్నారు. 'కాపోళ్ల (రెడ్డీస్)కు ప్రాధాన్య ఇస్తూ బోయోళ్ల (వాల్మీకులు)ను చిన్న చూపు చూస్తున్నార'ని అందులో ఆవేదన వ్యక్తం చేశారు. 'మళ్లీ జగన్ వస్తే ఊరొదిలి గట్టుపై కాపురాలు పెట్టాల్సి వస్తుంది.. వేరే రాష్ట్రాలకు వలసలు పోవాల్సి వస్తుంద'ని వైసీపీ నాయకుడే పేర్కొన్నారంటే పల్లెల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఐప్యాక్ సర్వే ఆడియో వైరల్ కావడంతో వైసీపీ నాయకులు తల పట్టుకున్నారు. మంగళవారం సాయంత్రానికే పుడిచెర్ల వైసీపీ నాయకుడు రాజన్నను జిల్లా కేంద్రానికి పిలిపించి ఆ ఆడియోలో వాయిస్ తనది కాదని ప్రెస్‌మీట్ పెట్టి చెప్పాలని వైసీపీ ముఖ్య నాయకులు ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. అయితే.. 'గ్రామాల్లో ఉన్నదే చెప్పాను.. ఆ వాయిస్ నాది కాదని నేనుందుకు అబద్ధం చెప్పాలి..?' అని రాజన్న తెగేసి చెప్పినట్లు విశ్వాసనీ సమాచారం.



సాగుతున్న రాజీనామాల పర్వం

జిల్లాలో బలమైన చేనేతల్లో పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ఎంపీ సంజీవ్‌కుమార్ రాబోయే ఎన్నికల్లో కూడా వైసీపీ టికెట్ ఆశించారు. అయితే ఎంపీగా పోటీ చేసేందుకు మంత్రి గుమ్మనూరు జయరామ్‌కు ఇష్టం లేకపోయినా అభ్యర్థిగా ప్రటించారు. ఇది జీర్ణించుకోలేని ఎంపీ డాక్టర్ సంజీవ్‌కుమార్ వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆలూరు టికెట్‌ను గుమ్మనూరు వైరి వర్గానికి చెందిన చిప్పగిరి జడ్పీటీసీ సభ్యుడు బూసినే విరూపాక్షికి ప్రకటించడం, ఇష్టం లేని ఎంపీ టికెట్ ఇవ్వడంపై మంత్రి జయరాం కూడా అసంతృప్తిగా ఉన్నారు. వైసీపీ ఆవిర్భావం నుంచి వైసీపీలో కొనసాగిన కేవీ సుబ్బారెడ్డి విద్యా సంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి, ఆయన కుమారుడు అశోక్ మహిళా ఇంజనీరింగ్ కాలేజీ అధినేత అశోక్‌కుమార్‌రెడ్డి, కూతురు 17వ వార్డు కార్పొరేటర్ పద్మలతారెడ్డి వైసీపీని వీడి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సమక్షంలో ఇటీవల టీడీపీలో చేరి పసుపు కండువాలు వేసుకున్నారు. కర్నూలు, పాణ్యం నియోజకవర్గాల్లో కేవీ సుబ్బారెడ్డి ప్రభావం కొంతమేర ఉంటుంది. కోడుమూరు మాజీ ఎమ్మెల్యేలు మణిగాంధీ, మురళీకృష్ణ వైసీపీ టికెట్ ఆశించి భంగపడ్డారు. నాన్ లోకల్ అయిన మంత్రి ఆదిమూలపు సురేశ్ తమ్ముడు సతీశ్‌కు ఎలా ఇస్తారు..? అంటూ వాళ్లు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. వైసీపీని వీడేందుకు సిద్ధం అవుతున్నట్లు సమాచారం. ఇలా ఒక్కొక్కరే వైసీపీని వీడుతుండడంతో నెక్స్ ఎవరు..? అనే చర్చ జోరుగా సాగుతోంది.

రీసర్వేపై బుట్టా, రుద్రగౌడ్





ఎమ్మిగనూరు టికెట్‌ను ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, ఆయన కొడుకు జగన్మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీ బుట్టా రేణుక, ఏపీ వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ వై.రుద్రగౌడ్ ఆశించారు. వయోభారం వల్ల ఎమ్మెల్యే ఎర్రకోటకు, గెలిచే అవకాశాలు లేవని ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డికి టికెట్ ఇచ్చేది లేదని జగన్ తేల్చేయడంతో ఇక తమకే టికెట్ వస్తుందని బుట్టా రేణుక, రుద్రగౌడ్ ఆశించారు. అయితే.. ఎమ్మెల్యే ఎర్రకోట రాజకీయ చక్రం తిప్పి తన సన్నిహితుడు మాచాని వెంకటేశ్‌కు టికెట్ ఇప్పించుకున్నారు. రాజకీయ అనుభవం లేని మాచాని వెంకటేశ్ పేరు ప్రకటించగానే వైసీపీలో అసంతృప్తి భగ్గుమంది. ఆయన అభ్యర్థి అయితే వైసీపీ ఓడిపోవడం ఖాయమని, టీడీపీ 50 వేల మోజార్టీతో గెలుస్తుందని ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు అంటున్నారు. ఇటీవల ఎమ్మిగనూరులో పర్యటించిన ఆ పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్, ఎమ్మెల్సీ రాంసుబ్బారెడ్డి కూడా మాచాని వెంకటేశ్‌కు టికెట్ ఇస్తే ఓడిపోయే అవకాశాలు ఉన్నాయని రిపోర్టు ఇవ్వడంతో అధిష్ఠానం అయోమయంలో పడింది. జగన్ ప్రకటించిన అభ్యర్థి గెలుపుపై ఐప్యాక్ రీ సర్వే చేస్తున్నట్లు తెలిసింది. సర్వే రిపోర్టు ఆధారంగా అభ్యర్థిని మార్చాల్సి వస్తే తనకు అవకాశం ఇవ్వాలని బుట్టా రేణుక అధిష్ఠానం ముందు ప్రతిపాదన పెట్టినట్టు సమాచారం. రుద్రగౌడ్ కూడా వేచి చూద్దామనే ధోరణిలో ఉన్నారు. మాచాని వెంకటేశ్‌నే అభ్యర్థిగా ఫైనల్ చేస్తే బుట్టా రేణుక, రుద్రగౌడ్ వైసీపీని వీడే అవకాశం లేకపోలేదు. ఆలూరు టికెట్‌ను జడ్పీటీసీ విరూపాక్షికి కేటాయించినప్పటికీ .. నామినేషన్ వేసిన తరువాత కూడా అభ్యర్థి మారిన సంఘటనలు ఉన్నాయని, ఇంకా మూడు నెలలు సమయం ఉందని ఇటీవల మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. దీన్ని బట్టి ఆయన ఆలూరు టికెట్‌పై ఆశలు వదులుకోలేదని తెలుస్తోంది. పత్తికొండలో కూడా ఇదే పరిస్థితి ఉంది. టికెట్ పోరులో ఎమ్మెల్యే శ్రీదేవి, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, వైసీపీ సీనియర్ నాయకుడు పోచిమరెడ్డి మురళీధర్‌రెడ్డి రోడ్డెక్కారు. దీంతో ముగ్గురి మధ్య వర్గపోరు తీవ్రంగా మారింది.

క్షీణించిన ఉల్లి ధర

- గరిష్ఠంగా క్వింటానికి రూ.1,611
- కనిష్ఠ ధర రూ.865

కర్నూలు(అగ్రికల్చర్), జనవరి 18: కర్నూలు మార్కెట్ యార్డులో ఉల్లి ధర రోజురోజుకూ క్షీణిస్తోంది. గురువారం గరిష్ఠంగా క్వింటానికి రూ.1,611, మధ్యస్థ ధర రూ.1,585, కనిష్ఠంగా రూ.865లు మాత్రమే పలికింది. వర్షాభావ పరిస్థితుల వల్ల దిగుబడి పూర్తిగా తగ్గిపోవడంతోపాటు ఉన్న ఉత్పత్తులకు కూడా కనీసం ధర అందకపోవడంతో అన్నదాత ఆవేదనకు గురవుతున్నాడు. వేరుశనగ ధర కూడా రైతులు ఆశించిన స్థాయిలో లేదు. గరిష్ఠ ధర రూ.7,999లు, మధ్యస్థ ధర రూ.6,889, కనిష్ఠ ధర రూ.5,112 పలికింది. పొద్దుతిరుగుడు పూలు గరిష్ఠ ధర రూ.5,269, మధ్యస్థ ధర రూ.4,269, కనిష్ఠ ధర రూ.3,319 మాత్రమే పలికింది. మొక్కజొన్నలకు గత వారంతో పోలిస్తే.. కొంత మెరుగుదల కనిపిస్తోంది. గరిష్ఠ ధర రూ.2,079, మధ్యస్థ ధర కూడా అదే ధర పలికింది. కనిష్ఠ ధర రూ.1,981 పలికింది. కందుల ధర నిలకడగా ఉంది. క్వింటానికి గరిష్ఠంగా రూ.9,850, మధ్యస్థ ధర రూ.9,289, కనిష్ఠ ధర రూ.1,300 మాత్రమే పలికింది. శనగ ధర కూడా తగ్గుతూ వస్తోంది. గరిష్ఠ ధర రూ.5,710, మధ్యస్థ ధర రూ.5,661లు, కనిష్ఠ ధర రూ.5,260లకు చేరింది. మినుములకు ధర ఆశాజనకంగా ఉందని రైతులు తెలిపారు. క్వింటం గరిష్ఠ ధర రూ.9,135లు, మధ్యస్థ ధర రూ.9,131, కనిష్ఠ ధర రూ.8,129కు చేరింది.

విశాఖపట్నం రీజినల్ డైరెక్టర్‌గా జి.రామగిడ్డయ్య

కర్నూలు డీఎంహెచ్‌ఓకు పదోన్నతి



కర్నూలు(హాస్పిటల్), జనవరి 18: కర్నూలు డీఎంహెచ్‌ఓ డాక్టర్ జి.రామగిడ్డయ్యకు రీజనల్ డైరెక్టర్‌గా పదోన్నతి లభించింది. విశాఖపట్నం వైద్యఆరోగ్యశాఖ రీజినల్ డైరెక్టర్‌గా పదోన్నతి కల్పిస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఆదేశాలు వచ్చిన 15 రోజుల్లో ఆయన ఆర్‌డీగా చేరాల్సి ఉంది. కర్నూలు డీఎంహెచ్‌ఓగా బి.రామగిడ్డయ్య 2020 ఫిబ్రవరి 26న బాధ్యతలు చేపట్టారు. కరోనా సమయంలో డీఎంహెచ్‌ఓగా ఆయన సేవలు అందించారు. కర్నూలు డీఎంహెచ్‌ఓ పోస్టుకు ఇన్‌చార్జిగా కొత్తవారిని నియమించేందుకు మూమెంట్ ఆర్డర్స్‌ను డైరెక్టర్ ఆఫ్ హెల్త్ విడుదల చేయాల్సి ఉంది. ఇదిలా ఉండగా డీఎంహెచ్‌ఓ పోస్టుకు నలుగురు వైద్యులు పోటీ పడుతున్నారు.



నివాళులర్పిస్తున్న టీజీ భరత్, బీటీ నాయుడు



ఎమ్మిగనూరులో రక్తదాతను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి



మంత్రాలయంలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి



కల్లూరులో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గౌరు దంపతులు



జిల్లా కార్యాలయంలో నివాళులర్పిస్తున్న కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి

టీడీపీ అంటేనే ఆత్మగౌరవం

కర్నూలు(అర్బన్), జనవరి 18: తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం తెలుగు దేశం పార్టీ పని చేస్తుందని జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు అన్నారు. గురువారం జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయం ఎదుట ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కేంద్ర మాజీ మంత్రి జయసూర్య ప్రకాష్‌రెడ్డి, టీజీ భరత్, సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో కలిసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్‌లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేశారు. అక్కడి నుంచి అక్షయ బ్లడ్ బ్యాంక్‌లో లెజండరీ బ్లడ్ డోనేషన్ డ్రైవ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం బీటీ నాయుడు మాట్లాడుతూ 1982 మార్చిలో తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల్లో రాష్ట్రం మొత్తం తిరిగి 1983 జనవరి 9న దేశ చరిత్రలో ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి గిన్నిస్ బుక్ రికార్డు కెక్కారని అన్నారు. ప్రజలే దేవుళ్లుగా భావించి తినడానికి తిండి, ఉండటానికి ఇళ్లు, చీర, దోవతి, వంటి వాటిని అందజేసి జనహృదయాల్లో దైవంగా నిలిచారన్నారు. బడుగు, బలహీన వర్గాల వారికి రాజకీయ, ఆర్థిక ఎదుగుదల కోసం 20 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎంతో మంది బీసీలకు రాజకీయ, ఆర్థిక ఎదుగుదలకు కృషి చేశారని, మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించారని, పాలనా సౌలభ్యం కోసం మాండలిక వ్యవస్థను తీసుకొచ్చారని గుర్తు చేశారు. టీజీ భరత్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఎన్టీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఎన్టీఆర్ లాంటి గొప్ప నాయకులు రాజకీయాల్లో చాలా అరుదుగా ఉంటారని కొనియాడారు. 2019 ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీ పనైపోయిందని అంతా అనుకున్నారని, ప్రజల కోసం తెలుగు దేశం పార్టీ ఎప్పటికీ ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తేనే ప్రజలకు మెరుగైన భవిష్యత్ ఉంటుందని తెలిపారు. టీడీపీ మళ్లీ అధికారంలోకి రాబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ఆశీర్వాదంతో తాము ఎన్నికలకు వెళ్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పరమేష్, మన్సూర్ అలీఖాన్, పద్మాలతారెడ్డి, టీడీపీ నేతలు నాగరాజు యాదవ్, లక్కీటూ గోపి, పోతురాజు రవీ, సోమిశెట్టి నవీన్, గున్నా మార్కు, ముంతాజ్, విజయలక్ష్మి, జనసేన నేత పవన్, సురేష్ పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మిగనూరులో ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఆదోనిలో ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాలు అర్పించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చేసిన సేవలను కొనియాడారు. పత్తికొండ మార్కెట్ యార్డు వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ శ్యాంబాబు నివాళులర్పించారు. కల్లూరు మండలం కురవగేరిలో పాణ్యం నియోజకవర్గ ఇన్‌చార్జి గౌరు చరితారెడ్డి, టీడీపీ నాయకుడు గౌరు వెంకటరెడ్డిలు నివాళులర్పించారు.

ఎన్టీఆర్‌కు టీడీపీ ఘన నివాళి



పత్తికొండలో నివాళులర్పిస్తున్న కేఈ శ్యాంబాబు



ఆదోనిలో మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో...



కర్నూలులో తెలుగు మహిళల పుష్పాంజలి

ఆడేదెలా..?

- బహిరంగ మైదానంలో షటిల్ ఆట అంట..!
- నిబంధనలకు విరుద్ధంగా కోర్టు ఏర్పాటు
- ఆడే సమయంలో ఎగిరిపోతున్న షటిల్ కాక్
- సచివాలయ సిబ్బందితోనే క్రీడలు

ఆడుదాం ఆంధ్ర పేరుతో ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రీడలు విమర్శలకు తావిస్తున్నాయి. షటిల్ కోర్టు బహిరంగ మైదానంలో ఏర్పాటు చేయడంపై క్రీడాకారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గాలికి కాక్ ఎగిరిపోతుంటే ఎలా ఆడేదంటూ పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



ఇండోర్ స్టేడియంలో జరగాల్సిన షెటిల్‌గేమ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన దృశ్యం

కర్నూలు(న్యూసిటీ), జనవరి 18: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఆడుదాం..ఆంధ్రకు క్రీడాకారులు ఆసక్తి చూపడం లేదు. డిసెంబరు 26న నగరంలోని 52 వార్డులలోని 13 మైదానాలలో ఆడుదాం..ఆంధ్ర క్రీడాలను అట్టహాసంగా ప్రారంభించారు. ముందుగా క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఇటీవల షటిల్ టోర్నమెంటు కోసం ఏర్పాట్లు చేశారు. షటిల్ ఆడేందుకు యువతీ యువకులు ఆసక్తి చూపకపోవడంతో సచివాలయ సిబ్బందితోనే సరిపెట్టాల్సి వచ్చింది. అయితే ప్రభుత్వ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది క్రీడలను ఆడకూడదని కలెక్టర్ డా.జి.సృజన ఔట్‌డోర్ స్టేడియంలో జరిగిన సమావేశంలో తెలిపారు. కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ మున్సిపల్ అధికారులు సచివాలయ సిబ్బందితో క్రీడలను ఆడించారు.

నిబంధనలకు విరుద్ధంగా షటిల్ కోర్టు...

ప్రధానంగా షటిల్ ఆట అంటేనే ఇండోర్‌లో ఆడే ఆట. అయితే ఈ వైసీపీ ప్రభుత్వం షటిల్ ఆటను పూర్తిగా మార్చేసింది. బహిరంగ మైదానంలో షటిల్ కోర్టు ఏర్పాటు చేసింది. ఆట ఆడే సమయంలో షటిల్‌కాక్ గాలికి ఎగిరిపోతుండడంతో క్రీడాకారులు విసుగు చెందే పరిస్థితి వచ్చింది. ఇలాంటి మైదానంలో షటిల్ టోర్నమెంటు ఎలా నిర్వహిస్తారని కొందరు క్రీడాకారులు, మేధావులు ప్రశ్నిస్తున్నారు.

నగరంలో నాలుగు షటిల్ ఇండోర్ స్టేడియాలు ఉన్నాయి. పాత కంట్రోల్ రూమ్ వద్ద ఇండోర్ స్టేడియం ఔట్‌డోర్ స్టేడియం ఆధీనంలో, జొహరాపురం వద్ద నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన ఇండోర్ స్టేడియం ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉంది. బీ క్యాంపు మిలిటరీ క్యాంటీన్ వద్ద ఇండోర్ స్టేడియాన్ని ఆఫీసర్స్ నిర్వహిస్తున్నారు. వెంకటరమణ కాలనీలో కూడా ఓ ఇండోర్ స్టేడియం ఉంది. ఒక్కో స్టేడియంలో నాలుగు షటిల్ కోర్టులు ఉన్నాయి. కావాలంటే షటిల్ టోర్నమెంటు వీటిల్లో ఏర్పాటు చేయవచ్చు. అధికారులు తూతూమంత్రంగా క్రీడలు నిర్వహిస్తున్నారనడానికి షటిల్ పోటీలే నిదర్శనం.

ఒక్కో సచివాలయానికి రూ.10 వేలు

ఆడుదాం..ఆంధ్ర క్రీడలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో సచివాలయానికి రూ.10 వేలు కేటాయించింది. దీంతో షామియానా, కుర్చీలు, క్రీడాకారులకు వాటర్, జ్యూస్ బాటిల్స్‌ను మాత్రమే సరఫరా చేయాలి. మిగిలిన క్రీడా సామగ్రి అంతా ప్రభుత్వమే అందజేసింది.

సచివాలయ సిబ్బందే క్రీడాకారులు

యువతీ,యువకులు క్రీడలు ఆడేందుకు ఆసక్తి చూపకపోవడంతో కొన్ని మైదానాల్లో సచివాలయ సిబ్బందే క్రీడలు ఆడారు. ప్రధానంగా ఖోఖో, షటిల్, టెన్నికాయిట్‌కు పెద్దగా స్పందన లేదు. కోల్స్ కళాశాల మైదానంలో క్రీడాకారులు లేకపోవడంతో వడ్డేగేరికి చెందిన కొందరు యువకులు షటిల్ బెట్టింగ్ ఆడారు. అక్కడే ఉన్న సచివాలయ సిబ్బంది ఏమి వారించకపోవడంతో చూస్తూ ఉండిపోయారు.



అసౌకర్యాల నడుమ షెటిల్ ఆడుతున్న యువకులు

భారీగా కర్ణాటక మద్యం పట్టివేత



పట్టుబడిన కర్ణాటక మద్యంతో సెబ్ అధికారులు

కౌతాళం, జనవరి 18: మండలంలో గురువారం మెరుపు దాడులు చేసి కర్ణాటక అక్రమ మద్యంతో పాటు అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకుని కేసులు నమోదు చేసినట్లు కర్నూలు సెబ్ డీటీఎఫ్ సబ్ ఇన్‌స్పెక్టర్ స్వామినాథ్ తెలిపారు. మండల పరిధిలోని ఎరిగేరి-తోవి గ్రామ క్రాస్‌రోడ్డు వద్ద గురువారం ఎరిగేరి గ్రామానికి చెందిన పశుల కేశవ స్వామి, పశుల భీమేష్ తమ ద్విచక్రవాహనాలపై 22 బాక్సుల(2112) కర్ణాటక టెట్రా ప్యాకెట్లను తరలిస్తుండగా వారిని పట్టుకుని వారి వద్ద నుంచి రెండు ద్విచక్రవాహనాలు, మద్యం బాక్సులతో పాటు ఇద్దరిని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే మండల పరిధిలోని బాపురం చెక్‌పోస్టు వద్ద ఆదోనికి చెందిన హనుమంతమ్మ వద్ద ఒక బాక్సు(96 ప్యాకెట్లు) కర్ణాటక టెట్రా ప్యాకెట్లను తరలిస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే మండల పరిధిలోని కుంబళనూరు గ్రామం వద్ద అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని ఒక్కో ట్రాక్టర్‌పై రూ.10వేల జరిమానా విధిస్తూ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఆదోని సెబ్, కర్నూలు సెబ్ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలో ఎవరైనా అక్రమంగా మద్యం, ఇసుకను తరలిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ఆదోని, జనవరి 18 : కర్ణాటక అక్రమ మద్యంపై సెబ్ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. కౌతాళం మండలంలో ఉన్న తోవి క్రాస్ వద్ద చేసిన దాడులలో ఎరిగేరి గ్రామానికి చెందిన కేశవ, భీమేష్ అనే వ్యక్తులు రెండు మోటార్ సైకిళ్లపై 22 కర్ణాటక బాక్సుల మద్యం రవాణా చేస్తుండగా గుర్తించి అరెస్టు చేశారు. అలాగే ఆదోని పట్టణానికి చెందిన హనుమంతమ్మ అనే మహిళ వద్ద 96 కర్ణాటక మద్యం ప్యాకెట్లను గుర్తించి అరెస్టు చేసినట్లు సీఐ హరికృష్ణ తెలిపారు.

రేపు నవోదయ ప్రవేశ పరీక్ష

ఎమ్మిగనూరు, జనవరి 18: జవహర్ నవోదయ విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశానికి శనివారం పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కర్నూలు, నంద్యాలలో 22 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఉమ్మడి జిల్లాలో 6120 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని, వెబ్‌సైట్ లోలో హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఉదయం 11:30 గంటలకు పరీక్ష మొదలవుతుందని, 10:30 గంటలకే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే 085212-29454,8074952380,9985738899లను సంప్రదించాలని కోరారు.

150 క్వింటాళ్ల మిర్చి దహనం

- రైతులకు రూ.30 లక్షల మేర నష్టం
- రాజకీయ కక్షలే కారణమంటున్న బాధితులు
- పరామర్శించిన మాజీ కేంద్ర సహాయ మంత్రి కోట్ల, గౌరు దంపతులు



వివరాలు తెలుసుకుంటున్న కోట్ల, గౌరు దంపతులు

కల్లూరు, జనవరి 18: కల్లూరు మండలం కొంగనపాడులో టీడీపీ సానుభూతిపరులైన రైతులు తెలుగు నాగయ్య, తెలుగు శ్రీనివాసులు మిరప దిగుబడి కుప్పలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. అన్నదమ్ములైన ఈ రైతులు పద్నాలుగు ఎకరాల్లో దాదాపు రూ.15 లక్షలు వెచ్చించి సాగు చేసిన పంట దిగుబడిని పొలంలో ఎండబెట్టారు. నాలుగు కుప్పలుగా ఏర్పాటు చేసి గుంటూరు మార్కెట్‌కు తరలించాలని అనుకున్నారు. బుధవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో భోజనం చేసేందుకు రైతులు ఇంటికి వచ్చిన సమయంలో దుండగులు మిరప కుప్పలకు నిప్పుపెట్టారు. రైతులు గుర్తించేలోపు మంటలు తీవ్రమై పంట కండ్ల ముందే కాలిపోయింది. అగ్నిమాపకశాఖ అధికారులు ఫైరింజన్లతో వచ్చి మంటలను ఆదుపుచేసే లోగా మిరపకాయలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి, పాణ్యం, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జ్ గౌరుచరిత, గౌరు వెంకటరెడ్డి గురువారం బాధితులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా గౌరు దంపతులు మాట్లాడుతూ టీడీపీ సానుభూతిపరుల మిర్చిపంటను తగలబెట్టిన వారు ఎంతటివారైనా విడిచిపెట్టేది లేదని అన్నారు. రైతులను ఆర్థికంగా దెబ్బతీయాలనే ఈ దుర్మార్గానికి పాల్పడ్డారని అన్నారు. కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయంగా ఎదుర్కోలేని దద్దమ్మలు రైతుల పంటలను తగలబెట్టారని అన్నారు. దాదాపు 150 క్వింటాళ్ల మిర్చిపంటను కాల్చివేయడం నీచమైన పని అన్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని కోట్ల స్పష్టం చేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు డి. రామాంజనేయులు, దాకిటి మాదేష్, ఈవి. రమణ, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, వంగాల జనార్దన్‌రెడ్డి, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

దైవదర్శనం చేసుకొని వస్తుండగా ప్రమాదం

హొళగుంద, జనవరి 18 : హొళగుంద గ్రామ శివారులో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్ణాటక రాష్ట్రం సిరుగుప్పకు చెందిన ఈరమ్మ బైక్‌పై నుండి అదుపుతప్పి, కిందపడి తీవ్రగాయాలపాలైంది. భర్తతో కలిసి ఆమె ఎల్లార్తికి దైవదర్శనానికి వెళ్లి సాయంత్రం స్వగ్రామానికి తిరిగి వెళ్తుండగా హొళగుంద గ్రామ శివారులో బైక్‌పై నుండి కిందపడిపోయింది. ఈ ప్రమాదంలో తలకు, చెవి వద్ద బలమైన గాయాలయ్యాయి. హొళగుంద ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించామని, మెరుగైన వైద్యం కోసం బళ్లారికి తరలించామని కుటుంబసభ్యులు తెలిపారు

గ్రూప్-1 అధికారిపై దాడి

కేసు నమోదు

కర్నూలు, జనవరి 18: గ్రూప్-1 అధికారి భరత్‌కుమార్ రెడ్డిపై బస్సులో ఇతర ప్రయాణికులు ఘర్షణ పడి దాడి చేసిన విషయంలో నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. భరత్ కుమార్ రెడ్డి సాంఘిక సంక్షేమ శాఖలో ట్రైనీ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. గురువారం కొత్తకోటకు వెళ్లి తిరిగి బస్సులో వస్తున్నారు. ముందర సీటులో ఉన్న ప్రయాణికుడు పవన్ ఒక్కసారిగా వెనక్కు తిరగడంతో ఇతని చేతిలో ఉన్న ల్యాప్‌ట్యాబ్ కింద పడి పగిలిపోయింది. ఈ విషయంలో వీరిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో పవన్‌తోపాటు మరో ఇద్దరు కలిసి భరత్‌కుమార్ రెడ్డిపై దాడి చేశారు. దీంతో బాధితుడు బస్టాండులో దిగిన తర్వాత పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య



బనగానపల్లె, జనవరి 18: మండలంలోని నందవరం గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తి కానుగచెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు నందివర్గం ఎస్‌ఐ తిరుపాలు గురువారం తెలిపారు. ఇతనికి సుమారు 60 ఏళ్లు ఉండవచ్చని, టోపీ ధరించి ఉన్నాడని తెలిపారు. ముస్లిం కుటుంబానికి చెందిన వ్యక్తి అన్నారు. సదరు వ్యక్తి అప్పుడప్పుడు నందవరం గ్రామానికి వచ్చేవాడని ప్రత్యక్ష సాక్షులు తెలిపినట్లు ఎస్‌ఐ తెలిపారు. తనది గిద్దలూరు అని ఆటో డ్రైవర్లకు చెప్పినట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతుడ్ని గుర్తుపట్టినవారు 9121101098, 9121101123 నంబర్లను సంప్రదించాలని ఎస్‌ఐ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రైతుల ప్రయోజనాలే లక్ష్యం

చైర్‌పర్సన్ విజయ మనోహరి



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ ఎస్వీ విజయ మనోహరి

కర్నూలు(అగ్రికల్చర్), జనవరి 18: రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా పని చేద్దామని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్‌పర్సన్ విజయమనోహరి అన్నారు. గురువారం కర్నూలు నగరంలోని పాతబస్తీ సహకార బ్యాంకు బ్రాంచి కార్యాలయంలో మహాజన సభ సమావేశం చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాన అజెండా అంశాలపై చర్చించి పలు తీర్మానాలను ఆమోదించారు. బ్యాంకు ఉద్యోగులకు సంబంధించి నూతనంగా రూపొందించిన సర్వీసు నిబంధనలను ఆమోదించి వెంటనే అమలు చేసేందుకు పాలకవర్గం తీర్మానించింది. ఈ సందర్భంగా 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ప్రస్తుతం జిల్లా సహకార బ్యాంకులో 23 బ్రాంచులు ఉన్నాయని, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీవల సహకార బ్యాంకు ఐదు నూతన బ్రాంచులను ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇచ్చిందని తెలిపారు. నంద్యాల జిల్లాలో నేరేడుచెర్ల, ఎద్దుపెంట, యాలూరు, కొలిమిగుండ్ల, నందవరం ప్రాంతాల్లో త్వరలోనే సహకార కేంద్ర బ్యాంకు బ్రాంచులను ఏర్పాటు చేయాలని పాలక వర్గం నిర్ణయించిందని చెప్పారు. అనంతరం పగిడ్యాల సంఘం అధ్యక్షుడు రామచంద్రారెడ్డిని సీఈవోతో పాటు నందికొట్కూరు బ్రాంచ్ చీఫ్ మేనేజర్ సరోజమ్మను ఘనంగా సన్మానించారు. మహాజన సభ సమావేశంలో బ్యాంకు పర్సన్ ఇన్‌చార్జి కమిటీ సభ్యులు గుండం సూర్యప్రకాష్ రెడ్డి, వెంకటేశ్వరమ్మ, సీమ సుధాకర్ రెడ్డి, మూలింటి రాఘవేంద్ర, డీసీవో రామాంజనేయులు, నాబార్డు డీడీఎం సుబ్బారెడ్డి, బ్యాంకు సీఈవో రామాంజనేయులు, ఆప్కాబ్ జీఎం విజయకుమార్, డీపీడీఎం నహీదా సుల్తానా పాల్గొన్నారు.

పత్తి ధర మరింత పతనం

క్వింటం గరిష్ఠంగా రూ.6899



విక్రయానికి వచ్చిన పత్తి దిగుబడులు

ఆదోని (అగ్రికల్చర్), జనవరి 18 : పత్తి ధరలు మరింత పతనమయ్యాయి. గురువారం ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పత్తి ధర గరిష్ఠంగా క్వింటం రూ.6899 పలికాయి. వారం రోజుల్లో క్వింటానికి పత్తి ధర రూ.300 తగ్గింది. పంట చేతికి వచ్చినప్పుడు నుండి ఆశించిన స్థాయిలో ధరలు లేకపోవడంతో రైతుల ఆందోళన చెందుతున్నారు. ఉన్న ధరలు సైతం పతనమవుతుండటంతో రైతులకు దిక్కుతోచడం లేదు. అసలే వర్షాభావం వల్ల దిగుబడి లేక అవస్థ పడుతుంటే, చేతికి వచ్చిన పంటకు కూడా ధరలు తగ్గిపోయాయని, దీంతో అప్పుల్లో కురుకుపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎగుమతులు నిలిచిపోవడంతోనే ధరలు పతనమయ్యాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. 2350 క్వింటాళ్ల పత్తి మార్కెట్‌కు విక్రయానికి రాగా వాటి కనిష్ఠ ధర రూ.5,216 గరిష్ఠ ధర 6,899 మధ్యస్థ ధర రూ.7,135 పలికింది.

వ్యక్తి ఆత్మహత్య

గూడూరు, జనవరి 18: కె నాగలాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఓ వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కర్నూలు టౌన్ కల్లూరు ఎస్టేట్ చింతలముని నగర్‌కు చెందిన మధు శేఖర్(56) ఆర్థిక ఇబ్బందుల కారణంగా కె నాగలాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్దపాడు సమీపంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు చేసుకున్నాడు. కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సోమ్లానాయక్, ఏఎస్‌ఐ ఫైజుల్లా ఖాన్ తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కొడుకులు, ఒక కుతురు ఉన్నట్లు తెలిపారు.

టీడీపీ వర్గీయులపై వైసీపీ దాడి

సంజామల జనవరి 18: సంజామల మండలంలోని పేరుసోమల గ్రామంలో గురువారం వైపీపీ నాయకుడి ప్రోద్బలంతో టీడీపీ కార్యకర్తలపై దాడి జరిగింది. సంజామల మండలం పేరుసోముల గ్రామానికి చెందిన అబ్రహాం 5 సెంట్ల స్థలాన్ని గతంలో కొన్నాడు. అయితే వైసీపీ కార్యకర్తలు ఆ పార్టీ స్థానిక నాయకుడి అండదండలతో అందులో అక్రమ నిర్మాణం చేపట్టారు. దీన్ని అడ్డుకున్న అబ్రహాం, ఆయన భార్య మమత, అక్క పారక్కలపై వైసీపీ వర్గీయులైన పుష్పరాజు, జ్యోతి, ప్రకాశం, రత్నం, ఓబులేసు, పెద్దవిజయ్య, సుమిత్ర, మధుచందు, విజయ్, నీలమ్మ, శాంతమ్మ, ఆనందరావు దాడి చేశారు. తమపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోవెలకుంట్ల సీఐ రామాంజులుకు బాధితులు ఫిర్యాదు చేశారు. సీఐ రామాంజులు విచారణ చేస్తున్నారు.

కులగణన సర్వేకు ప్రజలు సహకరించాలి

కర్నూలు(కలెక్టరేట్), జనవరి 18 : కుల గణన సర్వేకు ప్రజల సహకరించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని సీపీవో హిమప్రభాకర్ రాజు అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సీపీవో చాంబర్‌లో కులగణన సర్వేపై మీడియా ప్రతినిధులతో ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీవో మాట్లాడుతూ కుల గణన సర్వే ఆధారంగా సంక్షేమ పథకాల అమలు, కుల ధ్రువీకరణ పత్రాల జారీ వంటివి ఏమి ఉండవని స్పష్టం చేశారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, వలంటీర్‌ల ద్వారా జనవరి 28 వరకు కుల గణన సర్వే జరుగుతుందన్నారు. సర్వే చేయించుకునేందుకు ఫిబ్రవరి 2 వరకు చివరి అవకాశం ఉంటుందని తెలిపారు. ఫిబ్రవరి 15వ తేదీ నాటికి వెరిఫికేషన్ చేసి ఫైల్ చేస్తామని అన్నారు. జిల్లాలో 10,395 మంది ఎన్యూమరేటర్లు, 2,787 మంది సూపర్‌వైజర్లను నియమించి శిక్షణ ఇచ్చామని చెప్పారు.

గుడ్లు, చిక్కీలు సరఫరా చేయాలి

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 18: సంక్రాంతి సెలవుల అనంతరం ఈ నెల 22న పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయని సంబంధిత ఏజెన్సీ వారు గుడ్లు, చిక్కీలను సెలవు రోజుల్లో కూడా పాఠశాలలకు సరఫరా చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రంగారెడ్డి గురువారం ఆదేశించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విధిగా ఏజెన్సీ వారి నుంచి గుడ్లు, చిక్కీలు తీసుకోవాలని అన్నారు. వాటిని తీసుకున్న వెంటనే సంబంధిత ప్రధానోపాధ్యాయులు వారి ఐఎంఎంఎస్ యాప్ ద్వారా నమోదు చేసి పాఠశాలల పునఃప్రారంభం రోజు నుంచే విద్యార్థులకు అందజేయాలన్నారు. పాఠశాలలు తెరిచిన అనంతరం గుడ్లు, చిక్కీలు విద్యార్థులకు పంపిణీ చేయకపోతే సంబంధిత ప్రధానోపాధ్యాయులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

స్వర్ణ రథంపై ప్రహ్లాదరాయలు



స్వర్ణ రథంపై ఊరేగుతున్న ప్రహ్లదరాయలు

మంత్రాలయం, జనవరి 18: మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు స్వర్ణ రథంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. గురువారం శుభదినాన్ని పురస్కరించుకుని పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య స్వర్ణ రథంపై వజ్రాలు పొదిగిన ప్రహ్లాదరాయలను ఊరేగించారు. వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులతో మంత్రాలయం సందడిగా మారింది.

లారీ బైక్ ఢీ- వ్యక్తి మృతి

కోవెలకుంట్ల, జనవరి 18: కోవెలకుంట్ల మండలంలోని అమడాల మెట్ట వద్ద లారీ-బైక్ ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన గురువారం జరిగింది. అమడాల గ్రామానికి చెందిన నిచ్చెనమెట్ల మద్దిలేటి (65) అమడాల మెట్ట వద్ద ఉన్న కాశీనాయన ఆశ్రమం నుంచి తిరిగి గ్రామానికి మోటారు సైకిల్‌పై వెళ్తూ రోడ్డు దాటుతుండగా కోవెలకుంట్ల నుంచి సిమెంట్ లారీ వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో మద్దిలేటి టైరు కింద పడ్డి అక్కడిక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మద్దిలేటి మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించడానికి కోవెలకుంట్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

సైకో జగన్‌ను సాగనంపుదాం

నంద్యాల డీసీసీ అధ్యక్షుడు

నంద్యాల టౌన్, జనవరి 18: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లను పూర్తిగా నిర్వీర్యం చేసిన సైకో సీఎం జగన్‌ను ఇంటికి సాగనంపాలని నంద్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జే.లక్ష్మి నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జిల్లా, నియోజకవర్గాల అధ్యక్షులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాల పేరుతో, మతాల పేరుతో విడదీసి రాజకీయం చేసి పబ్బం గడుపుకోవాలనుకుంటున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపునిచ్చారు. వెనుకబడిన వర్గాల సంక్షేమానికి ఉద్దేశించిన కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా వైసీపీ ప్రభుత్వం ద్రోహం చేసిందన్నారు. ఈనెల 21వ తేదీన విజయవాడలో నూతన పీసీసీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల బాధ్యతలు స్వీకరిస్తారని, ప్రమాణ స్వీకారోత్సవానికి వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. పీసీసీ మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆహ్వానితుడిగా నియమితుడైన గిడుగు రుద్రరాజు జన్మదినం సందర్భంగా డీసీసీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఇదిలా ఉండగా నంద్యాల, ఆళ్ళగడ్డకు చెందిన పలువురిని డీసీసీ అధ్యక్షుడు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న డీసీసీ అధ్యక్షుడు

మత రాజకీయాలను నమ్మొద్దు

టీడీపీ కర్నూలు ఇన్‌చార్జి టీజీ భరత్



మాట్లాడుతున్న టీజీ భరత్

కర్నూలు(అర్బన్), జనవరి 18: మత రాజకీయాలను నమ్మొద్దని టీడీపీ కర్నూలు ఇన్‌చార్జి టీజీ భరత్ ప్రజలకు సూచించారు. గురువారం నగరంలోని 10వ వార్డు పింజరీ వీధిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని జనసేన అసెంబ్లీ ఇంచార్జీ అర్షద్‌తో కలిసి టీజీ భరత్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిసారి ఎన్నికల సమయంలో కులం, మతం అంటూ కొందరు ప్రజల్ని మభ్యపెడుతున్నారన్నారు. జనసేన అసెంబ్లీ ఇన్‌చార్జి అర్షద్ మాట్లా డుతూ టీడీపీ, జనసేన ప్రభుత్వంలో ప్రజలకు మేలు జరుగు తుంద న్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జీయా, కలిం, హమీద్, సల్మాన్, ఇమ్రాన్, ఇంజార్, హైమావతి, మహలక్ష్మి, సాలిబీ, నాగరాజు, అనితశ్రీ పాల్గొన్నారు.

యువత అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి



జెండా ఊపి మారథాన్ పరుగును ప్రారంభిస్తున్న కలెక్టర్

కర్నూలు(కలెక్టరేట్)/(స్పోర్ట్స్) జనవరి 18: యువత డా.బీఆర్ అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ జి.సృజన అన్నారు. గురువారం సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కలెక్టరేట్ నుంచి రాజ్‌విహార్ వరకు నిర్వహించిన మారథాన్ పరుగును కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో డీఆర్వో మధుసూదన్‌రావు, సీపీవో హిమ ప్రభాకర్ రాజు, డీఎస్పీ విజయశేఖర్, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ రంగలక్ష్మీదేవి, డీటీసీ హౌసింగ్ పీడీ, డీఆర్‌డీఏ పీడీ, డీఈవో, డ్వామా పీడీ, డీఎస్‌డీవో, సెట్కూరు సీఈవో, మున్సిపల్ అడిషినల్ కమిషనర్ రామలింగేశ్వర్, డీఎస్‌డీవో శ్రీనివాసరావు, జిల్లా క్రీడా సంఘాల ప్రతినిధి రామాంజనేయులు పాల్గొన్నారు.

మారథాన్ విజేతలు వీరే: కలెక్టరేట్ నుంచి రాజ్‌విహార్ సెంటరు వరకు నిర్వహించిన మినీ మారథాన్ పరుగులో విజేతల వివరాలిలా ఉన్నాయి. పురుషుల విభాగంలో ఎం.దినకర్, కె.వెంకటభరత్, శంకర్‌లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలి చారు. మహిళల విభాగంలో రేణుక, శ్రీలక్ష్మి, వెంకటేశ్వరి వరుసగా మొదటి, రెండు, మూడో స్థానాలో నిలిచారు. ఎలక్ట్రికల్ మాంట్రో ఆటో డీలర్ టి.చంద్రశేఖర్ విజేతలకు నగదు బహు మతులను అందజేశారు. క్రీడా సంఘాల ప్రతినిధుల పర్యవేక్షణలో విజేతలను ప్రకటించారు.

33వ రోజూ క్లాప్ ఆటో డ్రైవర్ల సమ్మె

కర్నూలు(న్యూసిటీ), జనవరి 18: పెండింగ్ జీతాలు చెల్లించాలని కోరుతూ క్లాప్ ఆటో డ్రైవర్లు చేస్తున్న సమ్మె గురువారానికి 33వ రోజుకు చేరింది. కార్పొరేషన్ ఎదుట క్లాప్ ఆటో డ్రైవర్లు చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలి పారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నగర అధ్యక్షుడు రవి మాట్లాడుతూ జీతాలు చెల్లించాలని క్లాప్ ఆటో డ్రైవర్లు సమ్మె చేస్తున్న అధికారులు పట్టిం చుకోకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అబ్దుల్‌దేశాయ్, కుమార్, రఘుశేఖర్ పాల్గొన్నారు.

● నగర ప్రజలను దోమల బారి నుంచి కాపాడాలని సీపీఎం జిల్లా నాయకుడు విజయ్ డిమాండ్ చేశారు. జొహరాపురం ఆటో స్టాండ్ నుంచి కార్యకర్తలు, నాయకులు మాలగేరి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా విజయ్ మాట్లాడుతూ కార్పొరేషన్‌లో తగినంత కార్మికులు లేకపోవడం వల్లే దోమల పొగ వదలలేకపోతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో రంగ స్వామి, దాసు, నాగరాజు పాల్గొన్నారు.

మాఫియాగా విద్య, వైద్యం

కర్నూలు(న్యూసిటీ), జనవరి 18: దేశంలో విద్య, వైద్యం మాఫిగా మారిం దని జై మహాభారత్ పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు అనంత విష్ణుప్రభు అన్నారు. గురువారం నగరంలోని ఎస్టీ కాంప్లెక్స్ మినీ సమావేశ భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో ఏపీలో అన్ని స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు లక్ష్మణ్‌యాదవ్, గోపాల్ యాదవ్, శ్రీనివాసరెడ్డి, నల్లారెడ్డి, రవిశంకర్ పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

కర్నూలు, జనవరి 18: మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మారుతి మెగాసిటీకి చెందిన సుశ్మా (39) ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. బంధువులు, భర్త గుర్తించి ఆమెను ఆసుపత్రికి తరలించే లోగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు ఆమె మృతదేహానికి పోస్టు మార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. అనారోగ్యం కారణంగానే ఆత్మహత్య చేసుకుందని బంధువులిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

బైక్ చోరీ

కర్నూలు, జనవరి 18: మూడో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో బిర్లా కాంపౌండు జగదీష్‌మాల్ వద్ద రమేష్ అనే వ్యక్తికి చెందిన బైక్ చోరీకి గురైంది. ఉలిందకొండకు చెందిన రమేష్ గత ఏడాది నవంబరు 15న జగదీష్ మాల్ దగ్గర బైక్ ఆపి పని నిమిత్తం లోపలికి వెళ్లాడు. తిరిగి వచ్చి చూస్తే బైక్ కనిపించలేదు. బైక్ కోసం అంతటా గాలించినా ఫలితం లేకపోవడంతో గురువారం పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మురళీధర్ రెడ్డి తెలిపారు.

నాటు సారా స్వాధీనం

కర్నూలు, జనవరి 18: నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వీకర్ సెక్షన్ కాలనీలో నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. విజయ్ అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి ఆరున్నర లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ శంకరయ్య తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి



కర్నూలులో ఎన్టీఆర్ విగ్రహానికి నాయకుల నివాళి

కర్నూలు(అర్బన్), జనవరి 18: ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కర్నూలు నగరంలో ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి టీజీ భరత్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పరమేష్, మన్సూర్ అలీఖాన్, పద్మాలతారెడ్డి, టీడీపీ నాయకులు నాగరాజు యాదవ్, లక్కీటూ గోపి, పోతురాజు రవీ, సోమిశెట్టి నవీన్, గున్నా మార్కు, ముంతాజ్, విజయలక్ష్మి, జనసేన నేత పవన్, సురేష్ పాల్గొన్నారు.

● జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతిని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోనల్ కోఆర్డినేటర్ ఎం అశోక్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం జరిగాయి. ఈకార్యక్రమానికి జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ ఛైర్మన్ ఆకెపోగు వెంకటస్వామి, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, ప్రభాకర్, ప్రసాద్, పాల రాజు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం చైతన్య బస్సు యాత్ర పోస్టర్, టీఎన్‌టీయూసీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

కల్లూరు: పేదల ఆశాజ్యోతి దివంగత నందమూరి తారకరామారావు అని పాణ్యం, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జిలు గౌరు చరిత, గౌరు వెంకటరెడ్డి అన్నారు. గురువారం ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా కల్లూరు కుర్వగేరిలోని ఎన్టీఆర్ విగ్రహానికి గౌరు దంపతులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం గౌరు దంపతులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ పాటు పడ్డారని అన్నారు. కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ టీడీపీ మహిళా అధ్యక్షురాలు కె.పార్వతమ్మ, టీడీపీ అర్బన్, రూరల్ అధ్యక్షులు పెరుగు పురుషోత్తంరెడ్డి, డి.రామాంజనేయులు, ఎస్వీ.రామకృష్ణ, ఎస్.ఫిరోజ్, పవన్ కుమార్, ప్రభాకర్‌యాదవ్, బి.నాగిరెడ్డి, కె.మహేష్‌గౌడ్, గంగాధర్‌గౌడ్, పీయూ మాదన్న, బీచుపల్లి, ఎస్.లక్ష్మీరెడ్డి, ఎ.వెంకటస్వామి పాల్గొన్నారు.

కర్నూలు(కల్చరల్): రంగస్థల నటులకు మార్గదర్శకులుగా దివంగత ఎన్టీ రామారావు నిలిచిపోతారని పలువురు రంగస్థల నటులు కొనియాడారు. గురువారం ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని టీజీవీ కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, కళాకారులు ఎన్టీయార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పత్తి ఓబులయ్య మాట్లాడుతూ సినీ, రాజకీయ రంగాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలుపుకున్న మహోన్నతవ్యక్తి ఎన్టీయార్ అని కొనియాడారు. ఈ సందర్భంగా ఎన్టీయార్ నటించిన చిత్రాలపై వక్తలు ప్రసంగించారు. కళాకారులు బాలవెంకటేశ్వర్లు, గురుమూర్తి, లక్ష్మీకాంతరావు, కృష్ణ, యాగంటీశ్వరప్ప, క్రిష్టఫర్, ఆంజనేయులు, రాముడు పాల్గొన్నారు.

● జిల్లా రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం, కర్నూలు కళాకారుల సేవాకేంద్రం, కర్నూలు కళాకారుల ఐక్యవేదిక, హను మాన్ కళా సమితి సంయుక్త ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి కళాకారులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పి. హనుమంతరావు చౌదరి, లక్ష్మిపద్మా చౌదరి, గుర్రపుశాల అంకయ్య, వీవీ రమణారెడ్డి, బైలుప్పల షఫీ యుల్లా, టీవీ రెడ్డి, పీజీ వెంకటేశ్వర్లు, తిరుపాలు, వీవీ రమణాచారి, పి.దస్తగిరి, డి.వుల్లయ్య, చెన్నకృష్ణ, బీసన్న, నరసయ్య చౌదరి, పార్వ తయ్య, శ్రీనివాసులు, రామకృష్ణ పాల్గొన్నారు.

ఓర్వకల్లు: పేదల ఆశాజ్యోతి దివం గత నందమూరి తారక రామారావు అని టీడీపీ మండల అధ్యక్షుడు గోవిం దరెడ్డి అన్నారు. గురువారం ఓర్వకల్లులో టీడీపీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 28వ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ బడుగు బలహీనవర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి వారి జీవితాల్లో వెలుగు నింపార న్నారు. మండలంలోని హుశేనాపురం, నన్నూరు, లొద్దిపల్లె, ఉయ్యాలవాడ, చెన్నం చెట్టిపల్లె, కన్నమడకల, శకునాల తదితర గ్రామాల్లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అ ర్పించారు. టీడీపీ నాయకులు లక్ష్మీ కాంతరెడ్డి, అన్వర్, మెడికల్ షాప్ శేఖర్, అబ్దుల్లా, మధు, బజారు, సుధాకర్, రామగోవిందు, అల్లాబాబు పాల్గొన్నారు.

● హుశేనాపురం గ్రామంలో టీడీపీ అధ్యక్షుడు బజారు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా టీడీపీ నాయకుడు ఎస్.మహ బూబ్ బాషా హాజరై ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కేవీ మధు, సుధాకర్, రామగోవిందు, నారాయణ, వేణు, జయకృష్ణ, గువ్వ రవి, వడ్డె రవికుమార్ పాల్గొన్నారు.

● నన్నూరు గ్రామంలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి టీడీపీ నంద్యాల పార్ల మెంటు మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ ఖాజామియ్యా పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో విజయుడు, జలీల్ బాషా, హుశేన్ సర్దార్, షేక్ నూర్ అహ్మద్, చంద్రశేఖర్ రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

కోడుమూరు: స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. సర్పంచు భాగ్యరత్న ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ సర్పంచు కేఈ రాంబాబు, పట్టణ అధ్యక్షుడు ఎల్లప్ప నాయుడు, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు హేమాద్రిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, తిరుమల నాయుడు, పరమేష్‌నాయుడు, బాషా, బడేషాగౌడ్, మధు, విజయ్, లక్ష్మయ్యశెట్టి, గోపాల్‌నాయుడు పాల్గొన్నారు.

గూడూరు: రానున్న ఎన్నికల్లో కోడుమూరు కోటపై టీడీపీ జెండా ఎగరడం ఖాయమని టీడీపీ నాయకుడు, నగర పంచాయతీ మాజీ వైస్ ఛైర్మన్ కురుకుంద రామాంజనేయులు అన్నారు. గురువారం గూడూరులో విష్ణు సేన ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా కురుకుంద రామాంజనేయులు మాట్లాడుతూ వైసీపీ పాలనపై ప్రజలు విసిగిపోయారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయ కులు బోజుగు దానమన్న, కౌన్సిలర్లు బుడ్డంగలి, కోడుమూరు షాషావలి, సృజ న్, పౌలు, విజయ్ కుమార్, చాంద్ బాషా, గౌండ కుమార్ పాల్గొన్నారు.

సి.బెళగల్: మండల కేంద్రమైన సి.బెళగల్‌లో ఎన్టీఆర్ వర్ధంతిని టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్కులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకుడు, మాజీ మండల కన్వీనర్ డాక్టర్ తిమ్మప్ప, మండల కన్వీనర్ గోవిందుగౌడు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా టీడీపీ నాయకులు పసుపుల సర్పంచ్ బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ పేదల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ధనుంజయుడు, గఫూస్, వెంకటప్ప పాల్గొన్నారు. అలాగే ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని టీడీపీ నాయకులు స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బెడ్లు, పాలు, పండ్లు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ చిన్న మునెప్ప, బాలజీ వెంకటేశ్, గొల్లలదొడ్డి వెంకటేశ్వరగౌడు పాల్గొన్నారు.



టీజీవీ కళాక్షేత్రంలో..



కర్నూలు కళాకారుల ఆధ్వర్యంలో..



కోడుమూరులో..



గూడూరులో..





సి.బెళగల్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న టీడీపీ నాయకులు





ఓర్వకల్లు, హుసేనాపురంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న టీడీపీ నాయకులు

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి



ఎస్ఎస్ఏ ఏపీసీకి వినతిపత్రం ఇస్తున్న ఎస్టీయూ నాయకులు

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 18: కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎస్ఏ ఏపీసీ విజయజ్యోతి కుమారిని ఎస్టీయూ నాయ కులు కలిసి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్.గోకారి, ప్రధాన కార్యదర్శి జనార్దన్‌లు మాట్లాడుతూ కేజీబీవీ ఉపాధ్యాయులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, పాఠశాలల సమయవేళలను మిగిలిన మేనేజ్మెంట్ పాఠశాలల మాదిరిగానే ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించాలని, డిసెంబరులో సమ్మె కాలానికి సంబంధించిన జీతాన్ని అదే నెల జీతంతో కలిపి మంజూరు చేయాలని కోరారు. ఎస్టీయూ నాయకులు శ్రీధర్, దేవదాసు, గోవిందు నాయక్, వెంకట్రాముడు, సునీల్ కుమార్, గోవిందు, శివనాగిరెడ్డి ఉన్నారు.

వైసీపీకి రోజులు దగ్గర పడ్డాయి

సి.బెళగల్, జనవరి 18: వైసీపీకి రోజులు దగ్గర పడ్డాయని టీడీపీ నాయకుడు పసుపుల సర్పంచ్ దస్తగిరి అన్నారు. గురువారం మండలంలోని పలుకుదొడ్డి, చింతమానుపెల్లె, సంగాల, తిమ్మనదొడ్డి గ్రామాలలో టీడీపీ మాజీ మండల కన్వీనర్ డాక్టర్ తిమ్మప్ప అధ్వర్యంలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా టీడీపీ నాయకులు ధనుంజయుడు, బాలాజీ వెంకటేశ్, దస్తగిరి మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ చేసిన అభివృద్ధి తప్ప వైసీపీ పాలనలో ఎక్కడ కూడా అభివృద్ధి జరగలేదన్నారు. విష్ణుహమాలీ యూనియన్ నాయకులు బీమన్న, మాజీ జడ్పీటీసీ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఉపాధి పనులు ప్రారంభించాలి

కర్నూలు(రూరల్), జనవరి 18: కర్నూలు రూరల్ మండలం ఉల్చాల గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు, మండల ఉపాధ్యక్షుడు హుసేనయ్య, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కర్నూలు రూరల్ మండల ఎంపీడీవో అజాంఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉల్చాలలో గ్రామంలో పనులు లేక కూలీలు ఇతర ప్రాంత్రాలకు వలస వెళ్తున్నారని అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా ఉన్నారు.

బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు రక్షణ కల్పించాలి

కర్నూలు(కల్చరల్), జనవరి 18: హైదరాబాదు గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు ప్రభుత్వం రక్షణ కల్పించాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగురూరు రాఘవేంద్ర కోరారు. గురువారం నగరంలోని నరసింహారెడ్డినగర్ లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 22న అయోధ్యలో జరిగే శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠలో భాగంగా శోభాయాత్ర నిర్వహిస్తామని ప్రకటించిన రాజాసింగ్‌ను చంపుతామని బెదిరింపు కాల్స్ రావడం ఏమిటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కోశాధికారి లోకేశ్వరయ్య, నాయకులు గుండా అమర్‌నాథ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే నిరుపేదలకు సమన్యాయం



మాసమసీదులో ఇంటింట ఇందిరమ్మ రాజ్యం కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు బాబురావు

కర్నూలు(రూరల్), జనవరి 18: కాంగ్రెస్ పాలనలోనే నిరుపేదలకు సమన్యాయం జరుగుతుందని డీసీసీ అధ్యక్షుడు బాబురావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి దామోదరం రాధాకృష్ణ ఆధ్వర్యంలో కర్నూలు అర్బన్ మండలం మాసమసీదు గ్రామంలో గురువారం ఇంటింట ఇందిరమ్మ రాజ్యం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు బాబురావు ముఖ్య అతిథిగా హాజరై ప్రజల నుద్దేశించి మాట్లాడారు. ఇందిరాగాంధీ హయాంలో దేశప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. దామోదరం రాధాకృష్ణ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు నాగమధు యాదవ్, బతుకన్న, పోతుల శేఖర్, లాజరస్, ప్రమీల, మున్న పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

కోడుమూరు, జనవరి 18: ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రంగస్వామి డిమాండ్ చేశారు. స్థానిక విద్యావనరులు కేంద్ర ముందు గురువా రం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్రాంతి సెలవులను మూడు రోజులు పొడిగించినప్పటికీ కోడుమూరులోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు వీటిని పట్టించుకోకుండా తరగతులు నడిపిస్తున్నారని అన్నారు. అనంతరం ఎంఈవో శరభయ్యను వినతిపత్రం అం దజేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహమ్మద్, హరి వీరం జినేయులు, సుధాకర్, అభి, సురేష్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

కర్నూలు(స్పోర్ట్స్), జనవరి 18: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్‌శర్మ అన్నారు. నగరంలో పెద్ద మార్కెట్ వద్ద ఉన్న నగర పాలక సంస్థ పార్కులో ఏర్పాటు చేసిన తైక్వాండో పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తైక్వాండో సాధనతో దేహదారుఢ్యం పెరగడంతో పాటు ఏకాగ్రత, క్రమశిక్షణ అలవడు తుందన్నారు. కార్యక్రమంలో తైక్వాండో శిక్షకుడు టి.వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డిగ్రీలో ఏడుగురు డీబార్

కర్నూలు(అర్బన్), జనవరి 18: డిగ్రీ 1,3,5 సెమిస్టర్ పరీక్షల్లో ఏడుగురు విద్యార్థులు డీబార్ అయ్యారని పరీక్షల విభాగం కంట్రోలర్ డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం రాయలసీమ యూనివర్సిటీ పరిధిలోని 3వ సెమిస్టర్లో 8,040 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 7,379 హాజరై పరీక్షలు రాశారని పేర్కొన్నారు.

బ్యాలెట్ ద్వారానే ఎన్నికలు జరపాలి



నిరసన తెలుపుతున్న భారత్ ముక్తి మోర్చా నాయకులు

కర్నూలు(కలెక్టరేట్), జనవరి 18: రానున్న సార్వత్రిక ఎన్నికలలో బ్యాలెట్ ద్వారానే ఎన్నికలు జరపాలని భారత్ ముక్తి మోర్చా కన్వీనర్ జయన్న డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పాతబస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట భారత్ ముక్తి మోర్చా నాయకులు నిరసన తెలిపారు. ఈసందర్భంగా జయన్న మాట్లాడుతూ ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించడం ప్రజా స్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహిస్తే స్వేచ్ఛగా నిర్వహించడం సాధ్యం కాదని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అడ్డకుల నాగేశ్వరి, నాయకులు హరిప్రసాద్, రాజేశ్వరి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

పీఎఫ్ వివరాలను ఆన్‌లైన్‌లో ఉంచాలి



డిప్యూటీ సీఈవోకు వినతి పత్రం ఇస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 18: ఉమ్మడి కర్నూలు జిల్లాలో పంచాయతీరాజ్ యాజమాన్యాలలోని పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి సంబంధించిన పీఎఫ్ వివరాలను పూర్తి స్థాయిలో ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్యకు ఏపీటీఎఫ్ నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022 సెప్టెంబరు నుంచి నంద్యాల జిల్లాలోని జడ్పీ మండల పరిషత్ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పీఎఫ్ సబ్‌స్క్రిప్షన్లను వారి వారి ఖాతాల్లో జమ చేసి అప్‌డేట్ చేయాలని కోరారు. అందుకు జడ్పీ డిప్యూటీ సీఈవో స్పందిస్తూ వారం రోజుల్లో పీఎఫ్ డబ్బును వారి ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి.హృదయరాజు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇస్మాయిల్, మరియానందం, రామకృష్ణ, తిమ్మప్ప, శ్రీనివాసరెడ్డి, శేషయ్యపాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ పీవోను కలిసిన ఏపీటీఎఫ్ నాయకులు

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 18: జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన అడిషినల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ విజయజ్యోతి కుమారిని ఏపీటీఎఫ్ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న పాఠశాలల పనులను త్వరగా పూర్తి చేయాలని ఆమెను కోరారు. పీవోను కలిసిన వారిలో ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి.హృదయరాజు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.ఇస్మాయిల్, ఐ.మరియానందం, టీవీ రామకృష్ణ, తిమ్మప్ప, సుబ్రహ్మణ్యం ఉన్నారు.

ఆదోని

ఆదోని ● పత్తికొండ ● ఆలూరు ● ఎమ్మిగనూరు ● మంత్రాలయం

రూ.లక్ష విరాళం


చర్చి పెద్దలకు నగదును ఇస్తున్న టీడీపీ నాయకుడు రమేష్‌గౌడ్

కౌతాళం, జనవరి 18: మండలంలోని వీర్లదిన్నె గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న చర్చి నిర్మాణానికి టీడీపీ నాయకుడు రమేష్ గౌడ్ గురువారం రూ.లక్ష నగదును అందజేశారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు షేక్షావలి, ఉసేని, ఓంకార్‌రెడ్డి, రమేష్ గౌడ్, పెద్దలు పాల్గొన్నా రు.

● ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయంలో చేపడుతున్న రాజగోపుర నిర్మాణానికి రూ.లక్ష నగదును విరాళాలు అందించినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వాణి, పాలక మండలి అధ్యక్షుడు నాగరాజుగౌడ్ తెలిపారు. ఎమ్మిగనూరు మండలం గుడికల్లు గ్రామానికి చెందిన ఉలిగయ్య గారి నారాయణ కుటుంబ సభ్యులు రూ.1,01,120 నగదును దేవాలయ కార్యాలయం నందు అందజేసినట్లు తెలిపారు.

జగన్ పాలనలో రాష్ట్రం అధోగతిపాలు


మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

ఆదోని టౌన్, జనవరి 18 : జగన్ పాలనలో రాష్ట్రం పూర్తిగా అధోగతి పాలైందని బీజేపీ జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ, రాష్ట్ర విశిష్ట కార్యవర్గ సభ్యుడు విట్టా రమేష్ విమర్శించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయికుమార్ అధ్యక్షతన గురువారం పట్టణ, మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నా, పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని లేని రాష్ట్రంగా మార్చి అభివృద్ధి కుంటిపడేలా చేశారని ఆరోపించారు. ఆదోని పట్టణానికి సంబంధించి 12 సమస్యల మీద పట్టణ స్థాయి రాజకీయ తీర్మాణాన్ని ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీరాములు, కో-కన్వీనర్ నాగరాజ్ గౌడ్, టౌన్ ఇన్‌ఛార్జి నరసింహులు, జిల్లా కార్యదర్శి రమాకాంత్; జిల్లా అధికార ప్రతినిధి ఆదూరి విజయకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు మహాదేవ్, రమేష్ యాదవ్, అంజయ్య కుమార్, రత్నభాయి, మణికంఠ, సుశీల, లక్ష్మీకాంత్, శ్రీకాంత్, పరమేష్, రాహుల్ పాల్గొన్నారు.

ఒకే ఒక్క సర్పంచ్ హాజరు

తుగ్గలి, జనవరి 18: రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల గుర్తింపుపై ఏర్పాటు చేసిన సమావేశానికి ఒకే ఒక్క సర్పంచ్ హాజరయ్యాడు. గురువారం తుగ్గలి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సావిత్రి సమక్షంలో రెండో రోజు నిర్వహించిన మౌలిక వసతుల గుర్తింపు కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది హాజరు కావాల్సి ఉంది. అయితే రాంపల్లి సర్పంచ్ మహేంద్ర మాత్రమే హాజరయ్యారు. దీనిపై కొందరు సర్పంచ్‌లు మాట్లాడుతూ నిధులు లేకుండా సమావేశాలు ఏర్పాటు చేసి ఏమి ఉపయోగమని ప్రశ్నిస్తున్నారు.

క్రీడాకారులకు చేయూతనందిస్తాం


యువకులకు క్రికెట్ కిట్లను అందజేస్తున్న రాఘవేంద్రరెడ్డి

మంత్రాలయం, జనవరి 18: మంత్రాలయం నియోజకవర్గంలో క్రీడాకారులకు ఆర్థికంగా చేయూతనందించి ప్రోత్సహిస్తామని టీడీపీ నాయకుడు రాఘవేంద్రరెడ్డి అన్నారు. గురువారం మాధవరంలోని తన నివాసంలో కోసిగి మండలంలోని నేలకోసిగి గ్రామానికి చెందిన యువకులకు క్రికెట్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో రఘునాథరెడ్డి, రామకృష్ణారెడ్డి, రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బత్తినకు టీడీపీ ఎంపీ టికెట్ ఇవ్వాలి

తుగ్గలి, జనవరి 18: కర్నూలు పార్లమెంటరీ మెంబర్‌గా బీసీ నాయకుడు, మాజీ జెడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడుకు అవకాశం ఇవ్వాలని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటపతి, మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్, చంద్రశేఖర్ యాదవ్, తిరుపాలునాయుడులు డిమాండ్ చేశారు. గురువారం తుగ్గలిలో వారు మాట్లాడుతూ మాజీ జెడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. బత్తిన వెంకటరాముడు, ఎంపీ టికెట్ కేటాయిస్తే ప్రతి బీసీ ఆయన గెలుపు కోసం పోరాడుతామన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు వెంకటరాముడుగౌడ్, చక్రపాణి, సత్యప్రకాష్, మైరాముడు, లక్ష్మీనారాయణచౌదరి, వెంకటరెడ్డి, మధుబాబు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి


హొళగుందలో అధికారికి వినతి పత్రం ఇస్తున్న కార్మిక సంఘం నాయకులు

హొళగుంద, జనవరి 18 : వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు బిగించే విధానాన్ని మానుకోవాలని సీపీఐ, ఏఐకేఎస్ నాయకులు పెద్దహ్యాట మారెప్ప, కృష్ణ గురువారం అన్నారు. విద్యుత్ కేంద్రం వద్ద నిరసన చేపట్టారు. అనంతరం విద్యుత్ ఏఈ ఓబుళమ్మకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరంగ సీపీఐ నాయకులు ఏఐకేఎస్ రైతు సంఘం నాయకులు ఇనాహిత్ వీరేష్, వెంకటేష్, కాలింగ, జంబన్న పాల్గొన్నారు.

ఆలూరు: జీవో 21 తొలగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్) ఆధ్వర్యంలో గురువారం విద్యుత్ శాఖ ఏడీ కార్యాలయం వద్ద అందోళన తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, చేతి వృత్తిదారుల జిల్లా కార్యదర్శి కారన్న, సీపీఐ మండల కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు బిగించే విధానాన్ని మానుకోకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి సీ గోపాల్, రైతు సంఘం తాలూకా కార్యదర్శి హోతూరప్ప, మండల అధ్యక్షుడు చంద్రకాంత్ రెడ్డి, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు పాల్గొన్నారు.

మద్దికెర: మండలంలోని వ్యవసాయ తోటలు, బావులకు విద్యుత్ అధికారులు మీటర్లు బిగిస్తే పగలగొడుతామని మండల సీపీఐ కార్యదర్శి నాగరాజు, మాజీ కార్యదర్శి పాపన్న, వ్యవసాయ కార్మికసంఘం అధ్యక్షుడు కోదండరాముడులు అన్నారు. గురువారం మద్దికెరలోని సబ్‌స్టేషన్ ముందు ధర్నా చేశారు. అనంతరం విద్యుత్ ఏఈ ఖాన్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు గుంత హనుమన్న, వీరాంజినేయులు, బొజ్జన్న, ఎఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

డప్పు కళాకారులను ఆదుకోవాలి

పత్తికొండటౌన్, జనవరి 18: డప్పు కళాకారులను ఆదుకోవాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్ అన్నారు. గురువారం స్థానిక అంబేడ్కర్ సర్కిల్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు డప్పు కళాకారులు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయకార్యదర్శి రమేష్‌బాబు, డప్పు కళాకారుల సంఘం పెద్దహుల్తి పరశురాముడు, పెద్దయ్య పాల్గొన్నారు.

యుగపురుషుడికి ఘన నివాళి

జిల్లాలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

ఆదోని, జనవరి 18 : ఎన్టీఆర్ వ్యక్తి కాదని.. ప్రభంజనమని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అన్నారు. గురువారం స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ అనే పదానికి మారు పేరు ఆయనది. ఆకలిచావులు లేకుండా ప్రతి పేదవారికి రూ. 2లకే కిలోబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి పేదల గుండెల్లో నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామస్వామి, అఫ్సర్ బాష, సాదికా బేగం, బసవరాజు, రంగన్న, లక్ష్మీనారాయణ, వెంకటేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

మంత్రాలయం: బడుగుల గుండెల్లో చిరస్థాయి నిచిలిపోయిన వ్యక్తి ఒక ఎన్టీఆర్ అని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి, పన్నగ వెంకటేశ్, మల్లికార్జున రెడ్డి అన్నారు. గురువారం మంత్రాలయంలో ఎన్టీఆర్ 28వ వర్ధంతిని నిర్వహించారు. స్థానిక పంకజ్ లాడ్జి నుంచి రాఘవేంద్రసర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి టీడీపీ జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పూజారి గోపాలకృష్ణస్వామి, అశోక్ రెడ్డి, చావిడి వెంకటేశ్, విజయరామిరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, అబ్దుల్లా, పవన్‌కుమార్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, జెట్టి వీరేష్, చంద్ర, రాగన్న, ఎస్ఎం గోపాల్ రెడ్డి, ఎస్పీ భాస్కర్ రెడ్డి, మేకల వెంకటేశ్, నరసింహులు, యేబు, శివ, సోల్మాన్‌రాజు, చిదానంద పాల్గొన్నారు.

● బీసీలకు టీడీపీతోనే సాధ్యమైందని టీడీపీ జిల్లా సీనియర్ నాయకులు రాఘవేంద్రరెడ్డి, రఘునాథరెడ్డి, రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మాధవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి నివాళులర్పించి వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు రాకేష్‌రెడ్డి, ఎంపీటీసీ కురువ ఈరన్న, లక్ష్మన్న, వీరేష్, రామకృష్ణ, భీమిరెడ్డి, కౌలుట్లయ్య, బొజ్జప్ప, ఈరన్న పాల్గొన్నారు.


ఆలూరులో ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న వీరభద్రగౌడ్


తుగ్గలిలో...


కోసిగిలో...


నందవరంలో...


మద్దికెరలో...


ఆలూరులో వైకుంఠం మల్లికార్జున అధ్వర్యంలో..


ఆలూరులో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ మాజీ ఇన్‌ఛార్జి వైకుంఠం శివప్రసాద్


ఎమ్మిగనూరులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు


వెల్దుర్తిలో...

కౌతాళం: మండలంలో ఎన్టీఆర్ వర్ధంతిని నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా కౌతాళంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నబసప్ప స్వగృహంలో పార్టీ శ్రేణులతో కలసి జరుపుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి , కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నబసప్ప, తెలుగు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటపతిరాజు, వల్లూరు సర్పంచ్ పంపాపతిగౌడ్, నాయకులు రమేష్‌గౌడ్, కురుగోడు, టిప్పుసుల్తాన్, రాజబాబు, రాజానందు, బసవరాజు, దిద్ది ఉసేని, దేవరాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

గోనెగండ్ల: గోనెగండ్లతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఎన్టీఆర్ 28వ వర్ధంతిని గురువారం ఘనంగా నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ నజీర్‌సాహెబ్, తిరుపతయ్యనాయుడు, రమేష్‌నాయుడు, నూరహమ్మద్, మిన్నల్ల, రంగస్వామినాయుడు, బేతాలబడేసా, రామాంజినేయులు,భారతం రహంతుల్లా, ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

తుగ్గలి: మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సేవలు మరువలేనివని టీడీపీ ఎస్టీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటపతి, తిరుపాలునాయుడులు అన్నారు. గురువారం తుగ్గలి ఎంపీడీవో కార్యాలయం వద్ద మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 28వ వర్ధింతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్‌యాదవ్, శివరాముడుచౌదరి, వెంకటరాముడుచౌదరి, ఈరమ్మ, శ్రీనివాసులుగౌడ్, వెంకటేశ్వర్లు, మధుబాబు, తిమ్మప్ప, డీలర్ సుంకన్న, శీను, ప్రతాప్‌యాదవ్ పాల్గొన్నారు.

దేవనకొండ: మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 27 వర్ధంతి ఘనంగా నిర్వహించారు. టీడీపీ కార్యాలయ సమీపంలో వున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ , బడిగింజల రంగన్న ,మలకన్న ,మల్లికార్జునగౌడ్,వీరేష్ ,రాజశేకరగౌడ్,రాజగోపాల్‌గౌడ్ ,రామారావునాయుడు,మల్లయ్య ,చాంద్‌భాషా,ఉచ్చీరప్ప పాల్గొన్నారు.

వెల్దుర్తి: మండలంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని నాయకులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ సీనియర్ నాయకులు శివశంకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బలరాంగౌడ్, మాజీ ఎంపీపీ శైలజ సుబ్బరాయుడులతో కలసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో రామకృష్ణ ఆచారి, రామకృష్ణ, నాగేశ్వరరెడ్డి, పుల్లయ్య, రమకాంత్‌రెడ్డి, యాగంటి, ఈదుల వెంకటరాముడు, శ్రీను, రామచంద్రుడు, మురళి, అన్నసూరీడు, సుధాకర్‌గౌడు పాల్గొన్నారు.

మద్దికెర: మద్దికెర మండలంలోని మద్దికెర, పెరవలి గ్రామాల్లో టీడీపీ వ్యవస్థాపకుడు మాజీ సీఎం నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి ఘనంగా జరుపుకున్నారు. గురువారం స్థానిక బస్టాండ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అలాగే పెరవలి గ్రామం జమ్మికట్ట వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పురుషోత్తంచౌదరి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గడ్డం రామాంజినేయులు, మాజీ ఎంపీటీసీ సుధాకర్‌చౌదరి, టీడీపీ నాయకులు పారా విఠోభ, నాగరా జు, సాయినగర్ బాషా, ఈశ్వరయ్య మల్లయ్య, విజయ్, చంద్ర పాల్గొన్నారు.

కోసిగి: కోసిగిలో గురువారం టీడీపీ నాయకులు రెండు చోట్ల వేర్వేరుగా స్వర్గీయ ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసరెడ్డి టీడీపీ జెండా ఎగురవేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కోసిగిలోని మోరీ దగ్గర టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ జెండాను ఎగురవేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జ్ఞానేష్, వక్రాణి వెంకటేష్, నాడిగేని అయ్యన్న, రంగన్న, భరద్వాజశెట్టి, పంపాపతి, కొండగేని వీరారెడ్డి, సాతనూరు కోసిగయ్య, ఉమర్‌సాబ్, చింతలగేని నరసారెడ్డి, పోతుల వీరారెడ్డి, వీరేష్, సొట్టయ్య, బుజ్జి, రాజేంద్రనాయుడు ఉన్నారు.

ఎమ్మిగనూరు: మాజీ సీఎం ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆరాధ్యదైవం అని మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి కొనయాడారు. గురువారం ఎమ్మిగనూరులో టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్‌వర్ధంతిని మాజీ ఎమ్మెల్యే బీవీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమప్ప సర్కిల్ లో ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. మాజీ ఎమ్మెల్యే బీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్త దాన శిబిరం విజయవంతమైంది. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణం లో ఏర్పాటు చేసిన శిబిరంలో ఎమ్మిగనూరు పట్టణము, మండలం, గోనెగండ్ల, నందవరం మండలాలకు చెందిన టీడీపీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వచ్చి రక్త దానం చేశారు. దాదాపు 161 మంది రక్త దానం చేశారు.

ఎమ్మిగనూరుటౌన్: పట్టణంలోని సోమప్ప సర్కిల్‌లోని ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షుడు తెలుగు రాముడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో టిస్టాల్ చంద్ర, రమేష్, రాజు, గిడ్డయ్య, మాజీ కౌన్సిలర్ రంగస్వామిగౌడ్‌లు పాల్గొన్నారు.

పత్తికొండ: ఎన్టీఆర్ రామారావు వర్ధంతి కార్యక్రమాలు పత్తికొండలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా టీడీపీ కార్యాలయంలో ఇన్‌ఛార్జి శ్యాంబాబు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు సాంబశివారెడ్డి, రామానాయుడు, పుల్లయ్యచౌదరి, కాకర్ల లక్ష్మీనారాయణ, బీటీ గోవిందు, కడవల సుధాకర్, ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షుడు, న్యాయవాది సురేష్, సింగం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి


మంత్రాలయం మండలం మాధవరంలో టీడీపీ జెండాను ఆవిష్కరిస్తున్న టీడీపీ నాయకుడు రాఘవేంద్రరెడ్డి, కార్యకర్తలు


కౌతాళంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు


ఆస్పరిలో...


హొళగుందలో...


పెద్దకడబూరులో...


దేవనకొండలో...


ఆదోనిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మీనాక్షినాయుడు

నందవరం: నందవరంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారాకరామరావు వర్ధంతి టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ దేశాయి మాదవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజుగౌడు, మండల పార్టీ కన్వీనర్ చిన్న రాముడు ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో గజేంద్రరెడ్డి, లచ్చప్ప, తిమ్మరాజు, పెద్దరాముడు, వెంకటేశ్వర్లు, తెలుగు ఈరన్న పాల్గొన్నారు.

పెద్దకడుబూరు: పెద్దకడబూరులో ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు సంఘం అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న నాయకులు మల్లికార్జున, ఏసేబు, దశరథరాముడు, మీసేవా అంజనేయులు, వీరేష్ గౌడ్, నరసన్న కార్యకర్తలు పాల్గొన్నారు.

బైండోవర్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించండి


మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

ఆదోని, జనవరి 18 : బైండోవర్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదోని సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ అన్నారు. గురువారం ఆదోని సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో డివిజన్‌లోని పోలీస్ అధికారులతో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు బైండోవర్ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.సబ్ కలెక్టర్ మాట్లాడుతూ నేరస్తులు, రౌడీలు, కేడీలు, డీసీలు సస్పెక్ట్ మంచి ప్రవర్తనతో మెలగాలని, వారితో పాటు వివిధ కేసులలో బైండోవర్ అయిన వారెవరైనా, బైండోవర్ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డివిజన్‌లో 32 కేసులలో, 295 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఎస్పీ శివనారాయణ స్వామి, సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

● ఓటర్ల తుది జాబితా ఈ నెల 22న ప్రచురిస్తామని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ అన్నారు. గురువారం స్పెషల్ సమ్మరి రివిజన్-2024లో భాగంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సబ్ కలెక్టర్ హాలులో ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ సమావేశం ఏర్పాటు చేసుకొని మాట్లాడారు. ఓటర్లు క్లయిమ్స్, డిస్పోసల్స్ పూర్తి చేసి, ఓటర్ల తుది జాబితా 2024 జనవరి 22వ తేదీ నాటికి ఓటర్ల తుది జాబితాను ప్రచురించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఈఆర్వో తహసీల్దార్ వెంకటలక్ష్మీ, డీటీ రజనీకాంత్ రెడ్డి, దేవిశెట్టి ప్రకాష్, నీలకంఠప్ప, నాయకులు పాల్గొన్నారు.

బెల్లం ఊట ధ్వంసం

హొళగుంద, జనవరి 18 : మండలంలోని నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట గ్రామాల్లోని కొండలలో అక్రమంగా నిల్వ ఉంచిన బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ఆలూరు సీఐ వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. హొళగుంద, ఆలూరు పోలీస్ సిబ్బందితో కలిసి దాడులు చేశారన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు


టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

ఎమ్మిగనూరు, జనవరి 18: ఎన్నికలు సమీపిస్తుండటంతో టీడీపీలోకి బారీగా వలసలు ప్రారంభమయ్యాయి. ఇటీవల ఆయా గ్రామాల నుంచే కాక ఎమ్మిగనూరు పట్టణం నుంచి టీడీపీ తీర్థం పుచ్చుకుంటున్నారు. గురువారం నందవరం మండలం హలహర్వి గ్రామానికి వైసీపీ పార్టీకి చెందిన కాసీం, కౌలుట్లయ్య, తాయన్న, వెంకటేశ్వర్లు, తిక్కయ్య, సోమన్న, నడిపి సోమన్న, నరసింహులు, శివ, గోపాల్, రఘు, ఉసేని, నాగేంద్ర, రంగన్న, షరీఫ్‌లతో పాటు 70 కుటుంబాలు హలహర్వి టీడీపీ నాయకుని ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన సినీ నిర్మాత, మాజీ పోలీస్‌కానిస్టేబుల్ రూపాజగదీశ్, గూటుపల్లి దర్గ మత గురువు పొణకలదిన్నె గ్రామానికి చెందిన గురుషయ్యద్ ఇద్రూష్‌బాషా ఖాద్రీ వారి అనుచరులు 500 మంది మాజీ ఎమ్మెల్యే బీవీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

దస్తగిరయ్య స్వామి 'సవారి'

ఆస్పరి, జనవరి 18 : మండలంలోని ములుగుందం గ్రామంలో గురువారం స్వామివారి గుర్రం పల్లె సవారికి బయలుదేరింది. స్వామివారు గుర్రాన్ని స్థానిక దర్గాలో పుష్ప అలంకరణ చేసి సమీప గ్రామాలలో సవారి నిర్వహణకు భక్తులు ఏర్పాట్లు చేశామని దస్తగిరయ్య స్వామి మునిమనములు ఆఫీజ్ రహీం తుల్లా, శంషాద్విన్, అబ్దుల్ సాహెబ్, రోషన్ పీరా సాహెబ్ తెలిపారు.

దివ్యాంగుల హక్కుల కోసం ఉద్యమిస్తాం

ఆలూరు, జనవరి 18 : దివ్యాంగుల హక్కుల కోసం ఉద్యమిస్తామని దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు బీసీ నాగరాజు అన్నారు. గురువారం ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వికలాంగుల సంక్షేమ సంఘాల సమాఖ్య నాయకులు కె గాదిలింగన్న, రవిశాస్త్రీల అధ్యక్షతన జరిగిన వికలాంగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు అనేక సంక్షేమ పథకాలను, హక్కులను, చట్టాలను, రాయితీలను, రిజర్వేషన్లను దూరం చేసిందన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈ నెల 26న కర్నూలులో హైవే దిగ్బంధం, ఫిబ్రవరి-26న వికలాంగుల సింహగర్జన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు, తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, కోశాదికారి కె ఈరన్న, ఆర్గనైజింగ్ కార్యదర్శి కమతం వెంకటేష్, హోలగుంద వీరేష్, హలహర్వి కిరిటప్ప, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

కేంద్ర సంక్షేమ పథకాలతో అభివృద్ధి

హలహర్వి, జనవరి 18 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన కేంద్ర సంక్షేమ పథకాలతో ఎంతో అభివృద్ధి జరిగిందని బీజేపీ మండల కన్వీనర్ బసవరాజు అన్నారు. గురువారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో అధికారులు కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంథోని, తహసీల్దార్ మల్లికార్జున, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వందన పాల్గొన్నారు.

ఎంఈవోపై చర్యలు తీసుకోవాలి

ఆదోని (అగ్రికల్చర్), జనవరి 18 : ఆదోని మండల ఎంఈవో శివరాములు పై చర్యలు తీసుకోవాలని రాయలసీమ పర్యవేక్షణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుల థరల్ ట్రైనింగ్‌కు కేటాయించిన నిధులను ఉపాధ్యాయులకు ఇవ్వకుండా స్వాహా చేశారని ఆరోపించారు. విద్యాకానుకకు సంబంధించిన రవాణా నిధుల్లోనూ అవినీతి జరిగిందని, దీనిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. డీఈవో, ఆర్‌జేడీలకు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఆయనపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాలు, గిడ్డయ్య, తిమ్మప్ప, నాగేష్, పవన్, తరుణ్, దేవేంద్ర పాల్గొన్నారు.